ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.02.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈరోజు జరిగన భారీ ఎన్ కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మరణించారు. మరో ఇద్దరు సైనికులు అమరులయ్యారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుంచి ఐదు రోజుల పాటు ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో అత్యున్నత స్థాయి పర్యటన జరుపుతారు.

3. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఢిల్లీలో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

4. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య కటక్ లో జరుగుతున్న రెండో వన్డే లో ఇంగ్లాండ్ భారత్ ముందు 305 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

**FINAL CHHATTISGARH ENCOUNTER**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈరోజు జరిగన మరో భారీ ఎన్ కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మరణించారు. మరో ఇద్దరు సైనికులు కూడా ఈ ఎన్ కౌంటర్లో అమరులైనట్లు బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజు తెలిపారు. పలువురు ఈ ఎన్ కౌంటర్లో గాయపడ్డారు. ఘటన స్థలం నుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో ఈ ఏడాది ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 62 మంది మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికల గురించి

సమాచారం అందడంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారస పడడంతో ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి.

**AMIT SHAH CHHATTISGARH**

చత్తీస్గడ్ లో మావోయిస్టులకు , భద్రతా దళాలకి మధ్య జరిగిన ఎదురు కాల్పులలో మరణించిన ఇద్దరు సైనికుల కుటుంబాలకు హోం మంత్రి అమిత్ షా తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ అమర జవాన్లకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని సామాజిక మాధ్యమం పోస్ట్ లో తెలియజేశారు. బీజాపూర్ లో భద్రతా దళాలు , మావోయిస్టులపై ఘన విజయం సాధించా యని అమిత్ షా అన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో తీవ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపుతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**PM-AI ACTION SUMMIT 2025**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుంచి ఐదు రోజుల పాటు ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో అత్యున్నత స్థాయి పర్యటన జరుపుతారు. వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక, భాగస్వామ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి ఈ పర్యటన చేపట్టారు. ముందుగా నరేంద్రమోదీ రేపటి నుంచి 12వ తేది వరకు ఫ్రాన్స్ లో పర్యటిస్తారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. మర్సల్లీ లో భారత కొత్త కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఫ్రాన్స్ లో భారత రాయబారి సంజయ్ కుమార్ సింగ్లా ఈ సందర్భంగా ఆకాశవాణి న్యూస్ తో మాట్లాడుతూ... కృత్రిమ మేధస్సు కేవలం కొద్ది మంది వ్యక్తులు లేదా కొన్ని కంపెనీలకు మాత్రమే పరిమితం కాకూడదన్నదని భారత్ ఉద్దేశమని అన్నారు. మార్సల్లీ లో కొత్త భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం ప్రారంభం కావడం భారత్, మధ్య ప్రాచ్యం, యూరప్ ఆర్థిక కారిడార్ కు ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధానమంత్రి 12వ తేదిన రెండు రోజుల అధికారిక పర్యటన కోసం అమెరికాకు బయలుదేరి వెళతారు.

NSD

**PPC – 2025**

పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక వత్తిడిని తగ్గించి , ఆత్మవిశ్వాసన్ని పెంచేందుకు ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి నిర్వహించే పరీక్ష పె చర్చ కార్యక్రమం 8వ సంచిక రేపు న్యూ ఢిల్లీ లో భారత్ మంటపంలో జరుగుతుంది. వివిధ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 36 మంది విద్యార్థులు నేరుగా ప్రధానమంత్రితో సంభాషిస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటారు. ఈ కార్యక్రమం ఆకశవాణి , దూరదర్శన్, స్వయం , స్వయం ప్రభ , PMO యూట్యూబ్ చానెల్ , విద్య, సమాచార, ప్రసార శాఖల మంత్రిత్వ శాఖల సామాజిక మాధ్యమ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ప్రధానమంత్రి విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం ద్వారా విధానాలకు, సాధనకు మధ్య దూరాన్ని తగ్గిస్తూ , విద్యార్థులలో వత్తిడిని తట్టుకుని లక్ష్యాలను చేరుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

NSD

**PM – THE CAG REPORT**

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వ కంట్రోలర్ ఆడిటర్ జెనరల్స్ ( CAG) నివేదికను తమ మొదటి అసెంబ్లీ సమావేశంలో సమార్పిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీ ప్రజలకు హామీ ఇచ్చారు. బిజేపి పార్టీ 70 అసెంబ్లీ స్థానాలకు 48 స్థానాలలో విజయం సాధించిన అనంతరం తమ పార్టీ మద్దతుదరులతో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి ఈ ప్రకటన చేశారు.

(S/B PM Modi)

ఢిల్లీ ప్రభుత్వ ఎక్సైజ్ విధానంలో అవకతవకల వల్ల 2,026 కోట్ల రూపాయల నష్టం వచ్చినట్లు CAG నివేదిక వెల్లడించింది. ఈ నివేదికలో పాలసీ లక్ష్యాలను నేరేవర్చకపోవటం , ధరలు నిర్ణయించటం లో పారదర్శకత లోపం వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర ఖజానాకు వాటిల్లిన 2,026 కోట్లు, పాలసీ గడువు ముగిసే సమయానికి సరెండర్ చేసిన లైసెన్సులను

ప్రభుత్వం retender కు పిలవకపోవటం వల్ల 890 కోట్లు , జోనల్ లైసెన్సులకు మినహాయిపులు మంజూరు చేసినందుకు గాను 941 కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు కాగ్ నివేదిక వెల్లడించింది.

NSD

**MAHAKUMBH – PRESIDENT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు ప్రయాగ్రాజ్ లోని మహా కుంభమేళాను సందర్శించి గంగా , యమునా, సరస్వతి నదుల సంగమ స్థానమైన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచారిస్తారు. ప్రయాగరాజ్ లోని అక్షయ వట్ , బడే హనుమాన్ దేవాలయాన్ని సందర్శిస్తారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

**MAHAKUMBH JAL JEEVAN MISSION**

ప్రయాగరాజ్ లోని మహా కుంభమేళాలో గ్రామీణ ప్రజల జీవన విధానంపై జల్ జీవన మిషన్ ప్రభావాన్ని తెలియచేసేలా జల్ జీవన మిషన్ pavilion ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో వచ్చిన మార్పును కూడా ఈ stall తెలియచేస్తుంది. దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించటం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ జల్ జీవన మిషన్ కార్యక్రమాన్ని 2019 లోప్రారంభించింది. ఈ ఎక్సిబిషన్ లో ప్రభుత్వం చేపట్టిన pm ఆవాస్, గ్రామ పంచాయత్ డెవలప్మెంట్, విలేజ్ సోలార్ ఎనర్జీ అదోపతివం వంటి వివిధ కార్యక్రమాల గురించి తెలియచేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ ప్రజలు తమ తమ గ్రామలలో మంచి నీటి కుళాయిల ఏర్పాటు గురించి ఎప్పటికప్పుడు డిజిటల్ మాధ్యమం ద్వారా తెలుసుకోటానికి స్వచ్ఛ సుజల్ గావ్ అనే డిజిటల్ కార్నర్ ఏర్పాటు చేశారు.

NSD

**CRICKET – IND VS ENG**

భారత్, ఇంగ్లాండ్ ల మధ్య కటక్ లో జరుగుతున్న రెండవ వన్డే లో 305 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేస్తున్న భారత్ కడపటి వార్తలందేసరికి 8 ఓవర్లలో వికెట్లే మి కోల్పోకుండా 64 పరుగులతో ఆడుతోంది . అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. జో రూట్ 69, బెన్ డకెట్ 65, లియామ్ లివింగ్ స్టన్ 41, కెప్టెన్ జోస్ బట్లర్ 34, హ్యారీ బ్రూక్ 31, ఫిల్ సాల్ట్ 26 పరుగులు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 3, మహ్మద్ షమీ 1, హర్షిత్ రాణా 1, హార్దిక్ పాండ్యా 1, వరుణ్ చక్రవర్తి 1 వికెట్ తీశారు. మూడు మ్యాచ్ లో ఈ సీరిస్ లో భారత్ 1-0 ఆధీక్యంలో ఉంది. ఆఖరి, మూడవ మ్యాచ్ ఈనెల 1 2వ తేదీన అహ్మదాబాద్ లో జరుగుతుంది. ఈ నెలాఖరులో ఛాంపియన్స్ ట్రోఫీజరగనున్న నేపధ్యంలో ఇరు జట్లకి ఈ సిరీస్ అత్యంత కీలకంగా మారింది.

NSD

**RAILWAY – VAISHNAV**

సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈరోజు ఘోరఖపుర్ రైల్వేస్టేషన్ ను సందర్శించి ఖరగ్ పూర్ జంక్షన్ కు ప్రతిపాదించిన నమూనాను పర్యవేక్షించారు. రైల్వే అధికారులు మంత్రికి నమూనాకు సంబంధించిన వివరాలను తెలియచేసారు. రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులపై అశ్విని వైష్ణవ్ ఆనందం వ్యక్తం చేశారు. ఘోరఖపుర్ సంస్కృతి , వారసత్వాలను దృష్టిలో పెట్టుకుని రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. ఎయిర్పోర్ట్ కొత్త టెర్మినల్ వద్ద కొత్త రైల్వే స్టేషన్ ను నిర్మించటానికి ప్రణాళికను సిద్ధం చేయాల్సింది గా అశ్వినీ వైష్ణవ్ అధికారులను కోరారు.

బైట్

NSD

**WORLD BOOK FAIR**

ఢిల్లీ లోని భారత మండపంలో జరుగుతున్న 52వ ప్రపంచ పుస్తక ప్రదర్శన ఈరోజుతో ముగుస్తోంది. 9 రోజుల పాటు జరిగిన ఈ పుస్తక ప్రదర్శనను నేషనల్ బుక్ ట్రస్ట్, భారత వాణిజ్య అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ప్రదర్శనను ప్రారంభించారు. దాదాపు 2 వేల మంది పబ్లిషర్లు, వెయ్యి మంది వక్తలను ఈ ప్రదర్శన ఒకే వేదిక పైకి చేర్చింది. వియ్ ది పీపుల్ ఆఫ్ ఇండియా ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. భారత రిపబ్లిక్ కు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రష్యా ప్రధాన దేశంగా జరిగిన ఈ పుస్తక ప్రదర్శనలో వివిద దేశాలకు చెందిన విద్యా సంబంధమైన పుస్తకాలు, నవలలు మొదలుకొని బయోగ్రఫీలు, క్యామిక్ పుస్తకాలు ప్రదర్శించారు. రచయితల మధ్య చర్చలు, పుస్తకావిష్కరణలు, సాహిత్య సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా పుస్తక ప్రియులకు మరిచిపోలేని అనుభవాలను అందించాయి.

NEWS POOL

**SANJEEV: SAPNA DP-I 09.02.2025**
**FINAL CHHATTISGARH-ENCOUNTER**

Thirty one (31) Maoists have been killed in an ongoing encounter with security forces in Chhattisgarh. Two security personnel have also been killed and two other injured in an exchange of fire. According to the Police, the bodies of all **Maoists** have been recovered.

**V/C-VIKALP SHUKLA**

***A joint team of security forces was on a search operation in the jungles of National Park in Bijapur district after receiving intelligence inputs about the presence of a large number of Maoists in the area. An intermittent exchange of fire has been going on between the security forces and the Maoists since this morning. Bodies of 1Maoists have been recovered from the spot. Reinforcement has been sent to the area. A large number of arms and ammunition have also been recovered from the spot. The search operation is still going on in the area. Vikalp Shukla, Akashvani News, Raipur.***

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1253 HRS**

**KGS EP I 9.2.25**

**AMIT SHAH - CHHATTISGARH**

Home Minister Amit Shah today expressed condolences to the families of the two martyred soldiers who were killed in the operation against Naxalites in Chhattisgarh. In a social media post, Mr Shah stated that the country will always be indebted to these heroes. He said the security forces have achieved a big success in Bijapur, Chhattisgarh today where 31 Naxalites were killed and a huge amount of arms and explosives were also recovered. The Home Minister reiterated the resolve to completely eradicate Naxalism from the country by 31st March next year.

<><> Asonuo/Suparna/1537 hrs

**KGS: MEENU EP-II 09.02.2025**

**PM-AI ACTION SUMMIT 2025**

Prime Minister Narendra Modi is set to embark on a high-profile diplomatic tour to France and the United States starting tomorrow, aimed at bolstering strategic, economic, and technological partnerships with both nations. The first leg of his tour takes him to France from February 10 to 12, where he will attend the AI Action Summit 2025, engage in key bilateral discussions, and inaugurate India’s new Consulate General in Marseille.

Talking exclusively to Akashvani News, Indian Ambassador to France, Sanjeev Kumar Singla, explained that India’s primary concern is ensuring that AI does not become the exclusive domain of a few people or a few companies in select geographies. He stressed that AI must remain open, secure, inclusive, and trustworthy-addressing the concerns of the Global South and preventing a digital divide between developed and developing nations.

**(S/B- Ambassador)**

Ambassador Singla further highlighted that the inauguration of India’s new Consulate General in Marseille on February 12 is a significant milestone within the framework of the India-Middle East-Europe Economic Corridor (IMEC). He noted that this new consulate will enhance consular

services for the sizable Indian diaspora in Marseille and strengthen India's strategic presence in the region.

(**S/B- Ambassador**)

Following his engagements in France, PM Modi will travel to the United States on February 12 for a two-day working visit focused on trade, strategic cooperation, and technology partnerships.

**<>Rajadurai/ Paris/MAIL/ 1704 HRS./12.31 CET**

**SJ DP-I 09.02.2025**

**PPC-2025**

The eighth edition of Pariksha Pe Charcha (PPC), an interactive program initiated by Prime Minister Narendra Modi, will be held at Bharat Mandapam in New Delhi tomorrow. 36 students from all State and Union Territory have been selected to interact directly with the Prime Minister. With over 5 crore participation, this year's program exemplifies its status as a Jan Andolan, inspiring collective celebration of learning. Pariksha Pe Charcha 2025 will feature seven insightful episodes, bringing together renowned personalities from diverse fields to guide students on essential aspects of life and learning. The program will be telecast live on Akashvani, Doordarshan,Swayam, Swayam Prabha, the PMO YouTube channel, and the social media channels of the Education and Information and Broadcasting Ministries. Over the years, PPC has evolved into an opportunity aimed at transforming exam-related stress into positive energy. By addressing real questions and offering actionable solutions, Prime Minister Narendra Modi has bridged the gap between policy and practice, empowering students to thrive under pressure.

**<><><>PRIYA/1253HRS**

**SJ DP-I 09.02.2025**

**PM - THE CAG REPORT**

Prime Minister Narendra Modi assured to the people of Delhi, that the Comptroller and Auditor General's (CAG) report of AAP government in Delhi, will be presented in the first assembly session. This was stated by the Prime Minister while addressing party supporters at BJP headquarter yesterday, after BJP scripted an impressive election victory by winning 48 out of 70 assembly seats.

**(S/B PM Modi)**

Notably, the CAG report revealed a significant revenue loss of Rs 2,026 crore due to irregularities in the Delhi government's excise policy. The report's findings stated that there were deviations from the objectives of the policy, a lack of transparency in pricing, and violations in issuing licenses that were not penalized. According to the report, The losses amounting to Rs 2,026 crore to the state exchequer, Rs 890 crore resulted from the government's failure to re-tender the surrendered licenses before the policy period concluded, Additionally, the exemptions granted to the zonal licenses led to a loss of Rs 941 crore.

**MAYUR/NET/1337**

**SANJEEV : SAPNA DP-I 09.02.2025**

**RAILWAY-VAISHNAV**

Information & Broadcasting and Railway Minister Ashwini Vaishnav today inspected Gorakhpur railway station and reviewed the proposed model of Gorakhpur Junction. Railway officials briefed the minister about the details of the model station. The Railway Minister also expressed happiness on seeing how beautiful it would look after the proposed work. The Railway Minister said that I have seen the design of the railway station and the work is going on at a rapid pace. The design of the station has been made keeping in mind the culture and heritage of Gorakhpur. He informed that instructions have also been given to officials to prepare a plan for creating a new railway station near the new terminal of the airport.

**(S/B)**

**OM AWASTHI/LUCKNOW/MAIL/1341 HRS**

**KGS: MEENU EP-I 09.02.2025**

**MAHAKUMBH - PRESIDENT**

President Droupadi Murmu will visit Mahakumbh, Prayagraj tomorrow. She will take a holy dip in Triveni Sangam, the confluence of Ganga, Yamuna and Saraswati river. The President will also visit Akshayvat and Bade Hanuman Temple in Prayagraj. She will explore the depth of Mahakumbh through modern technology at the Digital Mahakumbh Experience Centre. Uttar Pradesh Chief Minister Yogi Adityanath will also present on the occasion.

**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/1458**

**SJ DP-II 09.02.2025**

**CRICKET - IND VS ENG**

In Cricket, England have won the toss and elected to bat first in the second of the three match ODI series against India in Cuttack. The visitors were _________ for ___________ in _________ overs, when reports last came in.

Having won the first ODI in Nagpur by four wickets, the hosts will aim to secure an unassailable lead in the series. Meanwhile, England find themselves in a must-win situation to keep the series alive.

In a positive update for the Indian team, batting coach Sitanshu Kotak confirmed that star batter Virat Kohli has recovered from a sore right knee and is fit to play in today's match.

The third and final match of the series will be played in Ahmedabad on 12th of this month. The series will serve as a crucial test for both sides to assess their ODI performances ahead of the Champions Trophy later this month.

**MAYUR/NET/1307**